# రాష్ట్రంలో గిరిజనులు-సమస్యలు

డా. వివిఎన్‌వికె. శాస్త్రి



ప్రజాశక్తి బుక్‌హౌస్

# రాష్ట్రంలో గిరిజనులు – సమస్యలు

డా॥ వి.ఎన్.వి.కె. శాస్త్రి

98114

ప్రచురణ సంఖ్య : 1330

ప్రథమ ముద్రణ : జులై, 2014

వెల : ₹ 100/-

ప్రతులకు

ప్రజాశక్తి బుక్‌హౌస్ (తెలంగాణ)

ఎమ్‌హెచ్ భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి కళ్యాణమండపం దగ్గర

హైదరాబాద్-20. ఫోన్ : 040 - 27660013

బ్రాంచీలు

హైదరాబాద్ (చిక్కడపల్లి), హైదరాబాద్ (ఎస్.వి.కె.),

హన్మకొండ, నల్గొండ, కరీంనగర్, ఖమ్మం

ముద్రణ

ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్

website : www.psbh.in

# విషయసూచిక


ముందుమాట ........................................................................ 7

పరిచయం ........................................................................ 9

రచయిత పరిచయం ........................................................................ 12

I. గిరిజనులు ఎవరు? ........................................................................ 13

II. విద్య ........................................................................ 21

III. ఆరోగ్యం ........................................................................ 51

IV. భూమి సమస్య ........................................................................ 61

V. అటవీ హక్కుల సమస్య ........................................................................ 97

VI. అమలు కాని సబ్‌ప్లాన్ ........................................................................ 131

అనుబంధం : గిరిజన సబ్‌ప్లాన్ చట్టం ........................................................................ 171

# I

# గిరిజనులు ఎవరు?

**వా**డుక భాషలో గిరిజనులు అని పిలువబడే వారిని రాజ్యాంగపరంగా షెడ్యూలు తెగలు అని పిలుస్తారు. మనదేశానికి స్వాతంత్ర్యం రాకముందు గిరిజనుల్ని వివిధ పదాలతో పిలిచేవారు. వనవాశి, గిరిజన్, ఆదిమజాతి లాంటి పదాలు ఉపయోగించేవారు. పురాణాలలోను, ఇతిహాసాలలోను గిరిజనుల గురించి ముఖ్యంగా దండకారణ్యం గురించి వివరాలు ఉన్నాయి. గిరిజనుల నాగరికత చాలా పురాతనమైనది. వారికి రాజ్యాలు ఉండేవి. కోటలు ఉండేవి. వారికి భాష ఉంది. సంఖ్యా పరిజ్ఞానం, మాసాలు, ఋతువులు లాంటి లెక్కలు కూడా ఉన్నాయి. సాహిత్యం, సంగీతం, వాయిద్య సహకారం అత్యున్నత స్థాయికి చేరుకుంది. స్వపరిపాలన వారి సంస్కృతి ఔన్నత్యాన్ని క్రమశిక్షణను చాటుతుంది. వారి భాషకు లిపిలేదు. అందువల్ల తరతరాలుగా వారి సంస్కృతి మౌఖికంగానే తరువాత తరాలకు అందచేయబడుతోంది. భారత సంస్కృతికి మూలాలు చాలా గిరిజన సంస్కృతిలో కనిపిస్తాయి. అయితే కాలక్రమేణా వారి రాజ్యాలు, హిందూ రాజులు, మొగలులు, నిజాములు, బ్రిటిష్ వారి చేతుల్లోకి వెళ్ళిపోయాయి. వారి జీవన విధానానికి తీవ్రమైన ఇబ్బందులు కలిగాయి.

1901 జనాభా లెక్కల నాటికి బ్రిటిష్ ప్రభుత్వం గిరిజనుల్ని 'ఏనిమిస్ట్'లుగా పిలిచేవారు. కాని అప్పటి జనాభా కమిషనర్ అయిన శ్రీహట్టన్, ఏనిమిస్ట్‌లను హిందువుల నుంచి వేరుగా పరిగణించటం కష్టం అవుతోందని వర్ణించారు. అయితే గిరిజన ప్రాంతాలు మాత్రం మిగిలిన ప్రాంతాల కంటే భిన్నంగా ఉంటాయని, వాటి పరిపాలన సామాన్య పరిపాలనతోటి కలపరాదని భావించి, బ్రిటిష్ ప్రభుత్వం ఆయా ప్రాంతాలను షెడ్యూలు జిల్లాలుగా 1874లోనే ప్రకటించారు. అలాగే హైదరాబాద్ ప్రభుత్వం 1949 లో నోటిఫైడ్

ప్రాంతాలుగా గుర్తించింది. బ్రిటిష్‌వారు వీరిని హిల్‌ట్రైబ్స్ అనిపిలిస్తే, హైదరాబాద్ ప్రభుత్వం నోటిఫైడ్ ట్రైబ్స్‌గా పిలిచారు. వారి భూమి రక్షణకై చట్టాలు కూడా చేశారు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, ముఖ్యంగా 1960 నుంచి గిరిజనులు నివసించే మారుమూల కొండ ప్రాంతాలు రోడ్లతో కలుపబడ్డాయి. బయటి ప్రాంతాల ప్రజలు మొదట వ్యాపారానికి వచ్చి, తరువాత వ్యవసాయానికి స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు అమల్లోకి వచ్చాయి. గిరిజన సంతలు – బయటి మార్కెట్టు ప్రభావానికి లోనయ్యాయి.

## షెడ్యూలు తెగలు - ఎవరు?

భారత రాజ్యాంగంలో 366 ఆర్టికల్‌లో షెడ్యూలు తెగల గురించి నిర్వచించడం జరిగింది. రాజ్యాంగంలో 342 ఆర్టికల్ ప్రకారం రాష్ట్రపతి ప్రకటించిన గిరిజన తెగలు కాని, సమాజాలు కాని, వాటిలో భాగాలు కాని, గిరిజన తెగలు గుంపులను షెడ్యూలు తెగలుగా గుర్తిస్తారు. కొన్ని తెగలను ఈ లిస్టులో చేర్చడానికి కాని, తీసివేయడానికి కాని పార్లమెంట్‌కు అధికారం ఉంది. వీరిని రాజ్యాంగపరంగా షెడ్యూలు తెగలు అంటారు.

కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ వారి లెక్కల ప్రకారం దేశంలో 700 షెడ్యూలు తెగలు వున్నాయి. వారిలో 75 షెడ్యూలు తెగలు, ఇంకా పురాతన సాంకేతిక స్థాయిలో ఉండి ఆర్థికంగా, విద్యాపరంగా చాలా వెనుకబడి వున్నాయి. వారిని పి.టి.జి. (ప్రిమిటివ్ ట్రైబల్ గ్రూప్స్)గా పిలుస్తారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 10.42 కోట్ల షెడ్యూలు తెగల జనాభా ఉంది. అది దేశ జనాభాలో 8.6 శాతం. మధ్య భారతదేశం, దక్షిణ భారతదేశంలో గిరిజన జనాభా ఎక్కువగా ఉంది. ఈశాన్య భారతదేశంలో షెడ్యూలు తెగల జనాభా సాంద్రత ఎక్కువగా వుంది. దేశం లోని గిరిజన జనాభాలో 89.96 శాతం గ్రామీణ ప్రాంతాలలోనే ఉన్నారు.

ఏదైనా తెగను కాని, భాగాన్ని కాని, సమూహాల్ని కాని షెడ్యూలు తెగలుగా గుర్తించేందుకు లోకూర్ కమిటీ వారు కొన్ని ప్రామాణికాల్ని నిర్దేశించారు. అవి (1) అతి పురాతన సాంకేతిక విధానం (ఆహార సేకరణ, పోడు వ్యవసాయం), (2) ప్రత్యేక సంస్కృతి (భాష, ఆచారాలు, నమ్మకాలు, కళలు లాంటివి), (3) ప్రత్యేక

నైవాశిక ప్రాంతం (అడవి, కొండలు లాంటివి), (4) బయటి వారితో కలవడానికి ఇష్టపడకపోవడం, (5) బాగా వెనుకబడి వుండటం (మానవాభివృద్ధి సూచికలు - విద్య, ఆరోగ్యం, ఆదాయం లాంటి వాటివి).

దేశంలో ఎక్కువ షెడ్యూలు తెగల జనాభా మధ్యప్రదేశ్‌లో (1.22 కోట్లు) ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 50.24 లక్షల షెడ్యూలు తెగల జనాభాతో 8వ స్థానంలో ఉంది. మనకంటే ఎక్కువ షెడ్యూలు తెగల జనాభా వున్న రాష్ట్రాలు మహారాష్ట్ర (85.77 లక్షలు), ఒడిషా (81.45 లక్షలు), గుజరాత్ (74.81 లక్షలు), రాజస్థాన్ (70.97 లక్షలు), జార్ఖండ్ (70.87 లక్షలు), ఛత్తీస్‌ఘర్ (66.16 లక్షలు).

**జనాభా వివరాలు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 35 షెడ్యూలు తెగలు ఉన్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం వీరి జనాభా 59.18 లక్షలు. (6.99%) ఏజెన్సీ ప్రాంతాలలో 31 తెగలు ఉండగా, మైదాన ప్రాంతాల్లో 4 తెగల గిరిజనులు నివసిస్తున్నారు

.

## 2011 - జనాభా లెక్కల ప్రకారం

(లక్షలలో)

| క్రమసంఖ్య | వివరాలు | మొత్తం | శాతం |
|---|---|---|---|
| 1. | షె.తె.జనాభా | 59.18 | 100.00 |
| 2. | షెడ్యూలు, ప్రాంతం | 28.41 | 47.99 |
| 3. | గ్రామీణ పట్టణ ప్రాంతం | 30.77 | 52.01 |

**గిరిజనుల జనాభా ఎక్కువగా (లక్షకు పైగా) ఉన్న జిల్లాలు 17 ఉన్నాయి.**

**(2001 జనాభా లెక్కలు)**

| క్రమసంఖ్య | జిల్లా | జనాభా లక్షలలో |
|---|---|---|
| 1. | ఖమ్మం | 7.66 |
| 2. | విశాఖపట్టణం | 6.19 |
| 3. | వరంగల్ | 5.31 |
| 4. | ఆదిలాబాద్ | 4.96 |
| 5. | నల్గొండ | 3.94 |
| 6. | మహబూబ్‌నగర్ | 3.64 |
| 7. | నెల్లూరు | 2.86 |
| 8. | గుంటూరు | 2.47 |
| 9. | విజయనగరం | 2.36 |
| 10. | రంగారెడ్డి | 2.19 |
| 11. | తూర్పుగోదావరి | 2.13 |
| 12. | నిజామాబాదు | 1.93 |
| 13. | మెదక్ | 1.63 |
| 14. | శ్రీకాకుళం | 1.66 |

| | | |
|---|---|---|
| 15. | చిత్తూరు | 1.59 |
| 16. | అనంతపురం | 1.54 |
| 17. | ప్రకాశం | 1.51 |
| 18. | కృష్ణా | 1.32 |
| 19. | ప॥ గోదావరి | 1.09 |
| 20. | కరీంనగర్ | 1.07 |

**3.2 ప్రధాన గిరిజన తెగల జనాభా (30 వేలకు పైగా ఉన్నవి)**

**2001 జనాభా లెక్కలు**

| క్రమసంఖ్య | షెడ్యూలు తెగ | జనాభా (లక్షలలో) |
|---|---|---|
| 1. | బగత | 1.33 |
| 2. | చెంచు | 0.49 |
| 3. | గదబ | 0.36 |
| 4. | గోండు | 2.52 |
| 5. | జాతపు | 1.18 |
| 6. | కమ్మర | 0.45 |
| 7. | కొలాము | 0.46 |

| | | |
|---|---|---|
| 8. | కొండదొర | 2.06 |
| 9. | కొండరెడ్డి | 0.83 |
| 10. | కోంథ్ | 0.85 |
| 11. | కోటియా | 0.48 |
| 12. | కోయ | 5.68 |
| 13. | మూకదొర | 0.38 |
| 14. | సవర | 1.23 |
| 15. | సుగాలి (లంబాడీ) | 20.78 |
| 16. | వాల్మీకి | 0.66 |
| 17. | యానాది | 4.62 |
| 18. | ఎరుకుల | 4.37 |

**(2011 జనాభా లెక్కలు, గిరిజన తెగవారీగా విడుదల కాలేదు)**

**షెడ్యూలు ప్రాంతాలు - ఏవి?**

ఆర్టికల్ 244 (1) ప్రకారం రాష్ట్రపతి షెడ్యూలు ప్రాంతాలను ప్రకటిస్తారు. గిరిజనుల సాంద్రత ఎక్కువగా వున్న ప్రాంతాలు, పరిపాలనా సౌలభ్యం ఉండే ప్రాంతాలు, ఆర్థికంగా వెనుకబడ్డ ప్రాంతాలను షెడ్యూలు ప్రాంతాలుగా గుర్తిస్తారు. అయితే భారత రాజ్యాంగం రాక ముందే ఉన్న ఏజెన్సీ ప్రాంతాలే రాజ్యాంగం తరువాత ఇంచుమించుగా షెడ్యూలు ప్రాంతాలుగా గుర్తించడం జరిగింది. మన రాష్ట్రంలో మొట్టమొదటగా 1839లో గంజాం, విశాఖపట్నం యాక్టు ద్వారా గంజాము, విశాఖపట్నం జిల్లాలలోని కొండ జమీందారీలు, మామూలు జమీందారీలను గుర్తించి ఆయా ప్రాంతాల పరిపాలనను జిల్లా కలెక్టర్ (ప్రభుత్వ ఏజెంట్)కు అప్పగించారు. ఏజెంట్ పరిపాలనలో ఉంది కాబట్టి వీటిని ఏజెన్సీలుగా పిలవటం జరిగింది.

తరువాత 1874లో షెడ్యూలు జిల్లాల చట్టం వచ్చి అప్పటి విశాఖపట్నం, గోదావరి జిల్లాలకు వర్తింపచేయబడింది. దీని క్రింద జారీ చేయబడిన ఏజెన్సీ రూల్సు ప్రకారం, ఏజెంట్ పరిపాలించేవారు. సహాయ ఏజెంట్లు ద్వారా పరిపాలన సాగించేవారు. తరువాత 1935 భారత ప్రభుత్వ చట్టం ద్వారా ఈ ప్రాంతాలను "పాక్షికంగా వేరు చేయబడిన ప్రాంతాలు"గా గుర్తించారు. దీని ప్రకారం బయటి ప్రాంతాలకు వర్తించిన చట్టాలు ఈ ప్రాంతాలకు వర్తింపచేయాలంటే వాటిని పరిశీలించి, ఎంతవరకూ వర్తింప చేయాలి అనేది నిర్ణయించి ప్రత్యేక నోటిఫికేషన్ ఇవ్వాలి. అంతవరకు ఆయా చట్టాలు ఈ ప్రాంతాలకు వర్తించవు. తెలంగాణా జిల్లాలలో మాత్రం హైదరాబాద్ గిరిజన ప్రాంతాల చట్టం (1359 ఫస్లీ – 1949 సంవత్సరం) ద్వారా ఏజెన్సీ పరిపాలన వచ్చింది. 1950లో భారత రాజ్యాంగం వచ్చిన తరువాత ఈ రెండు ప్రాంతాలను 1950లో వేర్వేరు ఉత్తర్వులల్లో షెడ్యూలు ప్రాంతాలుగా ప్రకటించడమైనది. ఇప్పుడు 9 జిల్లాలలో 31,485.34 చ.కి.మీ. విస్తీర్ణంలో షెడ్యూలు ప్రాంతాలు వున్నాయి. వీటి వివరాలు ఇలా వున్నాయి.

| క్రమ సంఖ్య | జిల్లా | షెడ్యూలు ప్రాంతం (చ.కి.మీ.) | షెడ్యూలు గ్రామాలు |
|---|---|---|---|
| 1. | శ్రీకాకుళం | 1289.32 | 108 |
| 2. | విజయనగరం | 1740.98 | 302 |
| 3. | విశాఖపట్నం | 5904.51 | 3373 |
| 4. | తూర్పుగోదావరి | 4191.65 | 559 |
| 5. | పశ్చిమగోదావరి | 1006.10 | 102 |

| | | | |
|---|---|---|---|
| 6. | ఖమ్మం | 6899.92 | 891 |
| 7. | వరంగల్ | 3122.46 | 178 |
| 8. | ఆదిలాబాద్ | 6138.50 | 412 |
| 9. | మహబూబ్‌నగర్ | 1191.90 | 23 |
| | **మొత్తం** | **31485.34** | **5948** |

**ఆధారం : గిరిజన సంక్షేమ శాఖ ప్రచురణ : 2008**

# II

# విద్య

## మాతృభాషలు

గిరిజనుల మాతృభాషలు మూడు భాషా కుటుంబాలకు చెందినవి. 1. ద్రావిడ భాష : గోండు, కోయ, కోంధ్ మొదలగునవి. 2. ఇండో – ఆర్యుల భాష : లంబాడి 3. ముండారి : సవర, కొన్ని తెగలు తెలుగువారి యాసలో  మాట్లాడుతారు.

## ఆర్థిక విషయాలు

వారి సాంప్రదాయక ఆర్థిక వ్యవస్థలను బట్టి గిరిజనులను నాలుగు భాగాలుగా విభజించవచ్చు. 1. ఆహారసేకరణ : చెంచు, 2. పోడు వ్యవసాయం : కొండరెడ్డి, పోర్జ, కోంధ్, సవర 3. పశుపోషణ, వ్యాపారము : సుగాలి (లంబాడీ), వాల్మీకి 4. వ్యవసాయం, కోయ, గోండు, జాతపు మొదలైనవి.

ఇటువంటి సాంస్కృతిక వైవిధ్యము, చారిత్రక వైభవం కలిగిన గిరిజనులు అక్షరాస్యతలో ఎటువంటి స్థాయిలో ఉన్నారో ఒకసారి తెలుసుకుందాం. (సామాన్యంగా అక్షరాస్యతా శాతంను ఒక ప్రామాణికంగా తీసుకుంటాం. ఇది గిరిజనులకు ఎంత వరకు వర్తిస్తుంది అనేది తరువాత చర్చిద్దాం).

## అక్షరాస్యత

2011 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన అక్షరాస్యత 42.80 శాతం. ఇది 2001 జనాభా లెక్కల్లోని అక్షరాస్యత 37.04% కంటే కొంచెం ఎక్కువ.

రాష్ట్రంలోని సామాన్య జనాభా అక్షరాస్యతా శాతం కూడా ఎక్కువగా పెరగలేదు, సరికదా రాష్ట్రం యొక్క స్థానం కూడా అంతకుముందు కంటే పడిపోయింది. 2001లోని 60.47 నుండి 2011లో 67.66 శాతంగా పెరిగినా దేశంలో 28వ స్థానం నుండి 31 కి పడిపోయింది. దీని విషయంలో ప్రత్యేక కృషి చేయవలసిన అవసరం ఉందని కేంద్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ మౌంటెక్‌సింగ్ అహ్లూవాలియా. 2011-12 ప్రణాళికా చర్చల సందర్భంగా రాష్ట్రానికి సూచించారు. షెడ్యూలు తెగలు అక్షరాస్యతే అయితే మరీ అధ్వాన్నంగా ఆఖరు నుంచి మూడవ స్థాయిలో ఉంది.

మన రాష్ట్రంలో గిరిజనుల్లో అక్షరాస్యత పెరిగినట్లు సామాన్య జనాభాలో పెరగలేదని మరో విశ్లేషణ ఉంది. యీ వాదన ప్రకారం 1961 జనాభా లెక్కల్లో కేవలం 4.41 శాతం ఉన్న అక్షరాస్యత, 2011 నాటికి 42.80 శాతానికి పెరిగింది. దీంట్లో కూడా 1991లో ఉన్న 17.16 శాతం నుండి 2001 నాటికి 37.08 శాతంకు పెరగడం అనూన్యంగా భావిస్తూ యీ విశ్లేషణ జరిగింది. కాని మన రాష్ట్ర గిరిజన అక్షరాస్యత అన్ని రాష్ట్రాలలోను చివరిగా ఉండడం చాలా బాధాకరం. దీన్ని కూడా ఒక విధంగా అంగీకరిస్తూ తదుపరి చర్చ సాగిద్దాం.

## వ్యత్యాసం పెరుగుతోంది

5వ పంచవర్ష ప్రణాళిక ప్రారంభంలో 'గిరిజన ఉప ప్రణాళిక' అనే పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. 19-06-1974న అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి కేంద్ర హోమ్‌మంత్రి (అప్పుడు గిరిజన సంక్షేమశాఖ హోమ్‌మంత్రిత్వశాఖ క్రింద ఉండేది) గారికి రాసిన మినిట్స్‌లో గిరిజనుల్లో అసంతృప్తికి మూడు కారణాలు ప్రస్తావించారు.

1) వారి భూమి అన్యాక్రాంతం కావటం, 2) బయటి వారి దోపిడీ, 3) గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి లేకపోవటం. తదుపరి చర్యగా కేంద్ర ప్రణాళికా సంఘం గిరిజనులు ఎక్కువగా నివశించే ప్రాంతాలలో గిరిజన ఉప ప్రణాళికను అమలుపరచాలని, రాష్ట్రాలకు సూచించింది. దాని ప్రకారం గిరిజన ప్రాంతాల, గిరిజనేతర ప్రాంతాల అభివృద్ధిలోని వ్యత్యాసాలు తగ్గించాలని, గిరిజనుల జీవన ప్రమాణాల నాణ్యత పెంచాలని నిర్దేశించింది. ఇప్పటికి 37 సంవత్సరాలు గడిచింది. వ్యత్యాసాలు తగ్గకపోగా, అవి పెరిగాయని అక్షరాస్యతా సూచిక తెలుపుతోంది. వివరాలు ఇలాగ ఉన్నాయి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Rashtramlo+Girijanulu+Samasyalu**

* * *